బీఆర్ఎస్ నేతల హౌస్ అరెస్టు

హైదర్‌నగర్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమాలకు వెళ్దామనుకుంటే ఉదయం 5 గంటలకే పోలీసులు హౌస్ అరెస్టు అంటున్నారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. దీనిపై పోలీసులను ప్రశ్నిస్తే ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కూకట్‌పల్లి వస్తున్నారని అందుకే హౌస్ అరెస్టు చేస్తున్నామని అంటున్నారు.. ఇదెక్కడి ప్రజాస్వామ్యం? ఆయన వస్తే ప్రొటోకాల్ ప్రకారం తాను కూడా హాజరు కావాలని, తనను పిలవాలన్నారు. ఆయన వస్తే తాము అడ్డుకోబోమని స్వాగతం పలుకుతామని, ఆయనతో కలిసి అంబేడ్కర్‌కు నివాళులర్పించేవాళ్లమన్నారు. ఆయనను కలిసి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు అడిగే వాళ్లమని తెలిపారు.ఇలా హౌస్ అరెస్టులు చేయడం అప్రజాస్వామికమన్నారు.

బాలానగర్/ఓల్డుబోయినపల్లి, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద శుక్రవారం చేపట్టిన ధర్నాకు బీఆర్ఎస్ నేతలను వెళ్లనివ్వకుండా పోలీసులు ముందస్తుగా గృహనిర్బంధం, అరెస్టులు చేశారు. బోయినపల్లి పోలీసులు ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌ను, బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డిని బాలానగర్ పోలీసులు గృహనిర్బంధం చేశారు. మరికొంత మంది సీనియర్ నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలించి మధ్యాహ్నం వదిలి పెట్టారు.



అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా బేగం, ఆమె భర్త ఎండీ. గౌసుద్దీన్‌ను పోలీసులు శుక్రవారం హౌజ్ అరెస్ట్ చేసిన పోలీసులు.

- అల్లాపూర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి)

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న నార్త్‌జోన్ డీసీపీ సాధనారశ్మి పెరుమాళ్

ఓల్డుబోయినపల్లి, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): సీసీ కెమెరాలు నేరాల నియంత్రణకు ఎంతో తోడ్పడుతాయని ఉత్తర మండల డీసీపీ సాధనారశ్మి పెరుమాళ్ అన్నారు. ఓల్డుబోయినపల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ సొంత నిధులతో డివిజన్ పరిధిలోని వెస్లీ టీచర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కెమెరాల ద్వార రాత్రి వేళల్లో జరిగే నేరాలను సైతం గుర్తించి దోషులను పట్టుకోవచ్చని అన్నారు. దొంగతనాలు, చెయిన్ స్నాచింగ్‌లు, దారిదోపిడీలు జరిగినప్పుడు నిందితులను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో సుమారు 200 సీసీ కెమెరాలు ఉన్నాయని, వాటి పనితీరుపై తనిఖీలు చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో బేగంపేట ఏసీసీ గోపాలకృష్ణ, బోయినపల్లి సీఐ లక్ష్మీనారాయణరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కర్రె జంగయ్య, ఎజాజ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

'ఆధార్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోండి'

ఓల్డుబోయినపల్లి, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): ఆధార్ కార్డులో వివరాల సవరణ, మార్పుల కోసం ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. శుక్రవారం ఓల్డుబోయినపల్లి డివిజన్ పరిధి రామకృష్ణ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్‌ను కార్పొరేటర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆధార్ సెంటర్ నిర్వాహకులు అహ్మద్‌పటేల్, షకీల్ అహ్మద్, బీఆర్ఎస్ నాయకులు కర్రె జంగయ్య, సయ్యద్ ఎజాజ్, హరినాథ్, ఇర్ఫాన్, మల్లేష్‌యాదవ్, బుర్రియాదగిరి, పాల్గొన్నారు.

చిన్నారులకు యూనిఫాంలు అందజేత



అంగన్ వాడీ కేంద్రం చిన్నారులతో కార్పొరేటర్ సతీష్‌గౌడ్

ఫతేనగర్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ ఎర్రగడ్డ సెక్టార్ పరిధిలో ఉన్న జింకలవాడ, నేతాజీ కాలనీ, శివశంకర్‌నగర్ అంగన్ వాడీ కేంద్రాల చిన్నారులకు కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ శుక్రవారం యూనిఫాంలు, బుక్స్ రాక్, టేబుల్ మ్యాట్స్‌ను అందజేశారు. తన డివిజన్ పరిధిలో ఉన్న మూడు అంగన్ వాడీ కేంద్రాల చిన్నారులకు సొంత నిధులతో స్కూల్ బ్యాగులను త్వరలో అందజేస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎర్రగడ్డ సెక్టార్ సూపర్‌వైజర్ శోభారాణి, అంగన్‌వాడీ టీచర్లు స్రవంతి, రేణుక బీఆర్ఎస్ నాయకులు కంచి భిక్షపతి, బాగయ్య, రాజు, సురేశ్, ఆనంద్‌గౌడ్, గోపాల్ పాల్గొన్నారు.



కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని బేగంపేట డివిజన్ శ్యాంలాల్ బిల్డింగ్‌లోని విజయగణపతిని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈపూజల్లో కూకట్‌పల్లి నియోజకవర్గ మహిళా విభాగం ఏ బ్లాక్ అధ్యక్షురాలు ఆర్.రమాదేవి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. - ఫతేనగర్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి)



వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌రావుతో దళిత ఐక్యవేదిక నాయకులు



హెచ్ఏఎల్ మెయిన్ గేటు వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న హెచ్ఏఎల్ ఉన్నతాధికారులు, ఉద్యోగులు, కార్మికులు



కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోలో అంబేడ్కర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న డీఎం హరి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, ఎంఎఫ్ రాజేశ్వరీ, ఆర్టీసీ కార్మికులు

అంబేడ్కర్‌కు ఘన నివాళి

కూకట్‌పల్లి నియోజకవర్గంలో శుక్రవారం డా.బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయా డివిజన్లలోని ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాల నేతలు, కార్మిక నాయకులు అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పలువురు నేతలు పిలుపునిచ్చారు.

- కూకట్‌పల్లి జోన్ బృందం, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి)



డా.బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో హస్మత్‌పేట చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ నర్సింహయాదవ్, సీనియర్ నాయకులు



బాలాజీనగర్ వివేక్‌నగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ బాబురావు, వెంకటేష్ చౌదరి, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, రమణ



దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పెద్దిరాజు, నరసింగరావు, ప్రసాద్, రామయ్య, శేఖర్‌రెడ్డి, సామ్యేల్ తదితరులు



కాంగ్రెస్ పార్టీ కేపీహెచ్‌బీ డివిజన్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్‌కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రంగస్వామి, అప్పారావు, ఫణికుమార్, మారుతి, యమున



ఫిరోజ్‌గూడలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాల ఐక్యవేదిక సభ్యులు



మోతీనగర్ కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాఘవేంద్ర, జనసేన పార్టీ నేత రవీంద్రనాథ్ ఠాగూర్



యూత్ కాంగ్రెస్ కేపీహెచ్‌బీ అధ్యక్షుడిగా రంగస్వామి



రంగస్వామిని శాలువాతో సత్కరించి అభినందిస్తున్న మిత్రులు, శ్రేయోభిలాషులు



దేవుళ్ల సాయిప్రణతిని అభినందిస్తున్న అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్‌కుమార్

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షుడిగా దొడ్డి రంగస్వామి, యూత్ కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గ కార్యదర్శిగా దేవుళ్ల సాయి ప్రణతి విజయం సాధించారు. ఆన్‌లైన్ ఓటింగ్‌లో విజయం సాధించిన రంగస్వామి, సాయిప్రణతికి అభినందనలు వెల్లువెత్తాయి. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్, పార్టీ నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు శాలువాలతో సత్కరించి, స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు.

యువజన కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి కార్యదర్శిగా కృష్ణ



ఫతేనగర్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా ఫతేనగర్ డివిజన్‌కు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు చీటకోరు కృష్ణ నియమితులయ్యారు. 15 ఏళ్లుగా కృష్ణ పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి జిల్లా నాయకత్వం ఆయనను జిల్లా కార్యవర్గంలోకి ఎంపిక చేసింది. తనకు ఈ పదవి అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

9న ఉచిత వైద్య శిబిరం

అల్లాపూర్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): సువర్ణ భారతి మహోత్సంలో భాగంగా శృంగేరీ శారదా శంకర మఠంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు మఠం ప్రతినిధి సీఎస్ఆర్ మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. సాధూరాం కంటి ఆస్పత్రి నిర్వహణలో ఈనెల 9న శృంగేరీ శారదా శంకర మఠం, మోతీనగర్‌లో ఈ శిబిరం నిర్వహించనున్నట్టు చెప్పారు.



కూకట్‌పల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎండీ సలీం, ఉపాధ్యక్షుడు ఆరీఫ్, కార్యదర్శి కృష్ణ శుక్రవారం కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

- బాలానగర్, డిసెంబర్ 6(ఆంధ్రజ్యోతి)

ఆరు గ్యారెంటీలు.. 66 అబద్ధాలు..



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు, 66 అబద్ధాలతో అధికారంలోకి వచ్చిందని కార్పొరేటర్ మహేందర్ అన్నారు. శుక్రవారం మూసాపేట్ చిత్తారమ్మ ఆలయం నుంచి బోయిన్‌పల్లి వరకు బైక్‌ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. కొత్త రేషన్‌కార్డులు.. మహిళకు రూ.2500 ఎప్పుడు.. పింఛన్లు రూ.4వేలు పీజీ విద్యార్థులకు ల్యాప్‌టాప్ ఏవీ? దళితబంధు రూ.12లక్షలు ఎక్కడ? అంటూ ప్లకార్డులతో అధికార పార్టీని విమర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు.

- కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి)

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.29, వంకాయ రూ.23, బెండకాయ రూ.28, పచ్చి మిర్చి రూ.28, బజ్జి మిర్చి రూ.23, కాకరకాయ రూ.20, బీరకాయ రూ.32, క్యాబేజీ రూ.21, బీన్స్ రూ.40, క్యారెట్ రూ.45, గోబి పువ్వు రూ.30, దొండకాయ రూ.23, చిక్కుడు కాయ రూ.45, గోరు చిక్కుడు రూ.23, బీట్‌రూట్ రూ.43, క్యాప్సికం రూ.55, ఆలుగడ్డ రూ.35, కీర రూ.18, దోసకాయ రూ.23, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.20, కంద రూ.60, ఉల్లిపొరక రూ.40, ఉల్లిగడ్డ రూ.49, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.35, ముల్లంగి రూ.4-5, చిలగడదుంప రూ.35, గుమ్మడికాయ రూ.40, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.18-20, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.160, వెల్లుల్లి రూ.400, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.28, కరివేపాకు రూ.80, పర్వల్ రూ.45, పల్లికాయ రూ.65, లోబా రూ.18, ఆకాకరకాయ రూ.95. పైన పేర్కొన్న ధరలు శనివారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడుదాం

- హెచ్‌సీయూ విద్యార్థులకు వీసీ బీజేరావు పిలుపు



హెచ్‌సీయూలో పోస్టరును ఆవిష్కరిస్తున్న వీసీ బీజేరావు, రిజిస్ట్రార్ దేవేశ్ నిగమ్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): విద్యా సంస్థల్లో డ్రగ్స్ వినియోగంపై ఐక్యంగా పోరాడాలని హెచ్‌సీయూ విద్యార్థులకు వైస్‌చాన్స్‌లర్ బీజేరావు పిలుపునిచ్చారు. తెలంగాణ నార్కోటిక్ బ్యూరో పోస్టర్‌లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్ వినియోగం సామాజిక దురాగతాలకు దారితీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వంతో కలిసి ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ దేవేష్ నిగమ్ మాట్లాడుతూ.. డ్రగ్స్ వాడకం వలన జరిగే నష్టాలు, హానికరమైన ప్రభావాలపై ప్రజలకు మరింతగా అవగాహన కల్పించాలన్నారు. యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.కృష్ణయ్య మాట్లాడుతూ.. త్వరలో తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో సహకారంతో యాంటీ డ్రగ్ రైడ్‌లను నిర్వహిస్తామని ప్రకటించారు. సమాజంలో మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టడం, అవగాహన పెంచడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

2కే రన్ పోస్టర్ ఆవిష్కరణ



రన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి సీతక్క

పంజాగుట్ట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): యువత చెడు అలవాట్ల బారిన పడొద్దని, అందరం కలిసి డ్రగ్స్ రహిత తెలంగాణను నిర్మిద్దామని రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. డ్రగ్స్ రహిత తెలంగాణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 21న తెలంగాణ విద్యాసమితి ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డులో నిర్వహించనున్న 2కే రన్ పోస్టర్‌ను శుక్రవారం ఆమె సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ 2కే రన్‌లో యువత పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు పి.తారక్‌గౌడ్, రేవంత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, అందె రవికుమార్, భరత్, సంతోష్ నాయుడు, మారుతి, రఘు, శ్రీను నాయక్, అశోక్, రాజబాబు పాల్గొన్నారు.

నేడు అయ్యప్ప మహాపడిపూజ

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): ఫ్రెండ్స్ ఎన్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్ షటిల్ గ్రౌండ్ కమ్యూనిటీహాల్ ప్రాంగణంలో 12వ వార్షికోత్సవ అయ్యప్ప మహాపడిపూజ నిర్వహించనున్నట్టు నిర్వాహకులు రుద్రం, భాస్కర్, మురళి తెలిపారు. శబరిమలై మాలికాపురం, మేల్ శాంతి పీజీ మురళీ హాజరై పూజలు చేయనున్నట్టు పేర్కొన్నారు. గుడివాడ బ్రదర్స్ భజన కార్యక్రమాలు ఉంటాయని, అయ్యప్పస్వామి ఆభరణాల ఊరేగింపు, పడిపూజ అనంతరం అయ్యప్ప స్వాములు, భక్తులకు అల్పాహారం ఉంటుందన్నారు.

కొత్త మలుపు తిరిగిన వ్యాపారి హత్య కేసు

- నలుగురు కలిసి చంపారు.. ఒక్కరు లొంగిపోయారు
- పోలీసుల విచారణలో వెల్లడైన కొత్త విషయాలు

హయత్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): అప్పు ఇచ్చిన వ్యాపారిని హత మార్చిన కేసులో కొత్త కోణాలు వెలుగుచూస్తున్నాయి. వ్యాపారిని నలుగురు కలిసి హత్య చేసి ఒక్కడే వచ్చి లొంగిపోయినట్లు తెలుస్తుంది. వడ్డీ వ్యాపారి వేధింపులతో విసిగిపోయిన నలుగురు కలిసి పథకం ప్రకారం ఈ హత్య చేసినట్లు తెలుస్తుంది. నలుగురిలో ఒకరు వ్యాపారికి దూరం బంధువు వరుసకు (బావమర్ది) అవుతారు. సదరు వ్యక్తికి చెందిన ఓ వ్యాపార సముదాయాన్ని మృతుడు కాశీరావు అప్పు కిందకు రాయించుకున్నట్లు సమాచారం. వ్యాపారిని హత్య చేసిన తరువాత శేఖర్‌గౌడ్ ఒక్కరే వచ్చి హయత్‌నగర్ పోలీసులకు లొంగిపోయాడు. అందరు అదే నిజమని భావించారు. శేఖర్‌గౌడ్‌తో పాటు గదిలో ఉండే శంకర్, సాయిలను పోలీసులు అదుపులోకి తీసుకొని తమదైన రీతిలో విచారించగా అసలు నిజం బయట పడినట్లు తెలుస్తుంది. హయత్‌నగర్ బొమ్మలగుడి వద్ద గల సాయి ఫుడ్ కోర్టును కూడా కాశీరావే పెట్టుబడి పెట్టి నడిపిస్తున్నట్లు తెలుస్తుంది. అందులోనే శంకర్, సాయిలు పని చేస్తున్నారు. మంగళవారం ఉదయం కారులో సదరు వ్యాపారి బంధువు ఇంటికి వచ్చినట్లు స్థానికులు గుర్తించారు. నలుగురు పైన ఉండగానే కాశీరావు అక్కడికి వెళ్లి ఉంటాడు. దీంతో వడ్డీ కోసం వేధించే కాశీరావును హతమార్చాలని నిర్ణయించుకుని హత్య చేసినట్లు తెలుస్తుంది. బలంగా ఉన్న కాశీరావును ఒక్క శేఖర్‌గౌడ్ హత్య చేశాడంటే నమ్మలేక పోయారు పోలీసులు. ముగ్గురు వ్యక్తులు పట్టుకోగా శేఖర్‌గౌడ్ సర్జికల్ బ్లెడుతో దాడి చేసి ఉంటాడని తెలుస్తుంది. పోస్టుమార్టం రిపోర్టులో సైతం బ్లేడు కాశీరావు గొంతులో ఇరుకుని ఉండడంతో డాక్టర్లు తొలగించారు. బలంగా గొంతు కోయడం వల్లనే తుప్పు పట్టిన బ్లేడు గొంతులో ఇరుకుని ఉంటుంది. పోలీస్టుమార్టం రిపోర్టు ఆధారంగానే గదిలో ఉండే మరో ఇద్దరిపైన పోలీసులకు అనుమానం కలిగింది. హత్యలో కాశీరావు బంధువు ఉంటాడని ఎవరు ఊహించలేక పోయారు. కాశీరావు చనిపోయిన తరువాత శేఖర్‌గౌడ్‌ను పోలీసులకు లొంగిపోమ్మని చెప్పిన ముగ్గురు పారిపోయారు. బయట ఉండి అన్ని తాము చూసుకుంటామని చెప్పి శేఖర్‌గౌడ్ లొంగిపోయాలా చేశారు. ఆ తరువాత పోలీసులు విచారణలో భాగంగా శేఖర్‌గౌడ్‌తో పాటు గదిలో ఉండే శంకర్, సాయిలను తీసుకుని వచ్చి విచారిస్తే అసలు విషయం బయట పడినట్లు తెలుస్తుంది.

గూగుల్‌లో వెదికి.. సైబర్ నేరగాళ్లకు చిక్కి..

- లోన్ ఇప్పిస్తామని మోసం
- యువకుడి నుంచి రూ. 1.10లక్షలు కొట్టేసిన కేటుగాళ్లు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): నగరానికి చెందిన 27 ఏళ్ల యువకుడు డేటా ఎనలిస్టుగా పనిచేస్తున్నాడు. బ్యాంకు నుంచి పర్సనల్ లోన్ తీసుకోవాలనుకున్నాడు. ఏదైనా బ్యాంకు కాంటాక్టు నంబర్ దొరుకుందేమోనని గూగుల్‌లో వెతికాడు. ఈ క్రమంలో అతడికి ఐసీఐసీఐ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ పేరుతో ఒక నంబర్ దొరికింది. ఆ నంబర్‌కు కాంటాక్ట్ చేశాడు. అవతలి వ్యక్తి తాను ఐసీఐసీఐ ప్రతినిధిగా చెప్పుకున్నాడు. లోన్ మంజూరు చేయాలంటే అందుకు అవసరమైన డాక్యుమెంట్లు పంపాలని సూచించాడు. దాంతో బాధితుడు అతడు చెప్పినట్లు కొన్ని డాక్యుమెంట్లు పంపించాడు. మీకు పర్సనల్ లోన్ వచ్చే అవకాశం చాలా తక్కువ అని, అందుకు అవసరమైన అర్హతలు లేవన్నాడు. బ్యాంకు మేనేజర్ సహకారంతో బ్యాక్ ఎండ్ ద్వారా లోన్ మంజూరు చేయిస్తానని, ప్రాసెస్ ఫీజు చెల్లించాలని రూ. 40 వేలు తీసుకున్నాడు. ఆ తర్వాత అకస్మాత్తుగా బ్యాంకు మేనేజర్ తండ్రి ఆరోగ్యం బాగోలేక మృతి చెందాడని, లోన్ ప్రాసెస్ ఆలస్యం అయిందని, కాస్త ఓపిక పట్టాలని సూచించాడు. కొద్దిరోజులకు కొత్త మేనేజర్ వచ్చాడని, మళ్లీ ప్రాసెస్ మొదటికి వచ్చిందని, ఆయనకు ఇవ్వాల్సింది ఇస్తే ప్రాసెస్ పూర్తవుతుందని చెప్పాడు. ఇలా దశలవారీగా రూ. 1.10 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు తర్వాత స్పందించడం మానేశారు. మోసపోయానని గ్రహించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కార్వాన్‌లో ఎక్సైజ్ పోలీసుల తనిఖీలు

- నలుగురు గంజాయి స్మగ్లర్స్ అరెస్టు
- రెండు కేజీల గంజాయి, నాలుగు బైక్‌లు స్వాధీనం
- 30 మంది వినియోగదారులను గుర్తించిన పోలీసులు



నిందితులను అరెస్టు చేసిన ఎక్సైజ్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కొంతమంది గంజాయి విక్రయాలు జరుపుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు కార్వాన్ పరిధిలో దాడులు చేశారు. ఈ దాడిలో నలుగురు విక్రేతలను అరెస్టు చేశారు. వారి నుంచి 2.1కేజీల గంజాయి, నాలుగు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. వాటి మొత్తం విలువ రూ. 2 లక్షలు ఉంటుందని అధికారులు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే.. కార్వాన్‌కు చెందిన ఎండీ సలీంఖాన్, ఎండీ ఇంతియాజ్, వంశీకృష్ణ, సోనూ, అమర్, సల్మాన్, నరేందర్, తుజ్లాసింగ్, కృష్ణకుమార్ ముఠాగా ఏర్పడి నగరంలో గంజాయి సరఫరా చేస్తున్నారు. గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం మోపుతున్న ఎక్సైజ్ పోలీసులకు ఈ ముఠా విక్రయాల గురించి విశ్వసనీయ సమాచారం అందింది. దాంతో ఎస్టీఎఫ్ టీమ్ లీడర్ అంజిరెడ్డి బృందం రంగంలోకి దిగింది. కార్వాన్ పరిధిలోని టోలీ మజీద్ ప్రాంతంలో దాడి చేసి ఎండీ సలీంఖాన్, ఎండీ ఇంతియాజ్, వంశీకృష్ణ, సోనూలను పట్టుకున్నారు. మిగిలిన ఐదుగురు పరారీలో ఉన్నారు.

మాజీ కార్పొరేటర్లు హౌస్ అరెస్టు




రంగారావు, సాయిబాబాను హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

రాయదుర్గం, డిసెంబరు6(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లే సమయంలో మాజీ కార్పొరేటర్ రంగారావును పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను ఇష్టానుసారంగా వాడుకుంటోందని, రాజ్యాంగ నిర్మాతకు నివాళులు అర్పించేందుకు వెళ్లడం తప్పా అని ప్రశ్నించారు. శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాను కూడా పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.

కాంగ్రెస్‌ది నియంతృత్వ పాలన

భెల్‌కాలనీ, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. నేతల అరెస్టులను నిరసిస్తూ ట్యాంక్‌బండ్ వద్ద తలపెట్టిన ధర్నాకు వెళ్తున్న భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డిని పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం వైఖరిని ఖండించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ వర్ధంతికి సైతం వెళ్ళనీయకుండా అడ్డుపడడం సిగ్గుచేటన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంతో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తూ అరెస్టులు చేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ, నియంతృత్వ పాలన కొనసాగిస్తోందని, దీనిపై పోరాటం సాగిస్తామన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్‌రెడ్డి, సుధాకర్ తదితరులను హౌస్ అరెస్ట్ చేశారు.

బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో సుబ్రహ్మణ్య షష్ఠి



ఉత్సవాలను ప్రారంభిస్తున్న అర్చకులు

భెల్‌కాలనీ, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా నాలుగు రోజుల పాటు జరిగే మహోత్సవాలు బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం సుబ్రహ్మణ్య స్వామికి నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు నిర్వహించారు. విఘ్నేశ్వర పూజ, అఖండ దీపారాధన, పుణ్యావచనం, మృత్సం గ్రహణం, సర్వతో భద్రమండల పూర్వక ఆదిత్యాది నవగ్రహ ఆరాధన, అష్ట నాగదేవత సహిత శ్రీ సుబ్రహ్మణ్య ఆరాధన, వాస్తుహోమం, స్కంద రుద్రహోమం, సర్పహోమం తదితర విశేషపూజలు కార్యనిర్వాహకులు సుబ్రహ్మణ్యం, రామదత్తు శర్మ ఆధ్వర్యంలో జరిగాయి. శనివారం సుబ్రహ్మణ్య షష్ఠి పర్వదినం సందర్భంగా నిత్యపూజలు, అభిషేకాలుచ అష్టనాగ సుబ్రహ్మణ్య సహస్రనామార్చన, సాయంత్రం శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర దివ్య కల్యాణం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

యూకేలో ఉన్నత విద్యకు అపార అవకాశాలు



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న యూకే యూనివర్సిటీల ప్రతినిధులు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): జనాభా పెరుగుదల, ఉన్నత విద్య చదివే వారి సంఖ్యను పరిశీలిస్తే భారత్ ప్రపంచ కేంద్రంగా మారిందని శాన్ డియాగో విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ చెల్ రాబర్ట్స్ అన్నారు. గ్రాడ్ రైడ్ సంస్థ సహకారంతో శుక్రవారం నోవాటెల్‌లో ఏర్పాటు చేసిన షిఫ్టెడ్ కార్యక్రమంలో మాట్లాడారు. యూకేలో ఉన్నత విద్యాకు అపార అవకాశాలున్నాయన్నారు. గ్రాట్ రైడ్ సంస్థ సహవ్యవస్థాపకులు శశిధర్ సిస్లా మాట్లాడుతూ.. ఏఐ ఆధారిత టెక్నాలజీ వినియోగించి విద్యార్థులకు సలహాలు, సూచనలు, సహకారంతోపాటు ఆర్థిక రుణాలు వచ్చేలా కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సెయింట్ లూయిస్‌లోని వాషింగ్టన్ విశ్వవిద్యాలయం, లెహి యూనివర్సిటీ, రట్లర్స్ యూనివర్సిటీ, బ్రాండీస్ యూనివర్సిటీ, సిటీ యూనివర్సిటీ ఆఫ్ న్యూయార్క్, శాన్‌డియాగో వర్సిటీ ప్రతినిధులతోపాటు పలు బ్యాంకింగ్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఆల్విన్‌కాలనీ ఎల్లమ్మబండలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్



హైదర్‌నగర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కూన సత్యంగౌడ్, తదితరులు



టౌన్‌షిప్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీహెచ్ఈఎల్ ఎస్సీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్, కార్మికులు

అంబేడ్కర్‌కు ఘన నివాళి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో శుక్రవారం డా.బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయా డివిజన్లలోని ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాల నేతలు, కార్మిక నాయకులు అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళితుల అభ్యున్నతికి బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలు దేశచరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోతాయని పలువురు పేర్కొన్నారు.

- శేరిలింగంపల్లి జోన్ బృందం, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి)



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న భారతీనగర్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి



భెల్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్‌ఫేర్ అసోసియేషన్, భెల్ యాజమాన్యం సంయుక్త ఆధ్వర్యంలో భెల్ చెక్‌పోస్ట్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న భెల్ ఈడీ కెబీ.రాజా, కార్మిక సంఘాల ప్రతినిధులు, అసోసియేషన్‌ల సభ్యులు





మసీద్‌బండలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్, తదితరులు



నల్లగండ్లలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్



వివేకానందనగర్‌లోని రిక్షాపుల్లర్స్ కాలనీలో స్థానికులతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి

దేశాభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకం

రాయదుర్గం, డిసెంబరు6(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కళాశాలల ఐదురోజులుగా ఇంజనీర్లకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ, కేంద్రపట్టాణాభివృద్ధి మంత్రిత్వశాఖ, నేషనల్ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంయుక్త సౌజన్యంతో ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి గ్రామసడక్ యోజన ప్రాజెక్టుకు సంబంధించిన 22 రాష్ట్రాల నుంచి వచ్చిన 36మంది ఇంజనీర్లు శిక్షణలో పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి ఎన్ఆర్‌డీఏ ప్రాజెక్టు-1 డైరెక్టర్ ప్రదీప్ అగర్వాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని శిక్షణ పూర్తిచేసుకున్న ఇంజనీర్లుకు శుభాకాంక్షలు తెలిపారు. దేశాభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకమని, ప్రజలకు సేవలు అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్కీ డైరెక్టర్ రామేశ్వరరావు, పలువురు ఇంజనీర్లు పాల్గొన్నారు.

ఈవెంట్ నిర్వాహకులు నిబంధనలను పాటించాలి

- మాదాపూర్ డీసీపీ డాక్టర్ వినీత్

రాయదుర్గం, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించే నిర్వాహకులు నిబంధనలు పాటించాలని మాదాపూర్ డీసీపీ డాక్టర్ వినీత్ సూచించారు. శుక్రవారం ఈవెంట్ నిర్వాహకులతో డీసీపీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిర్వాహకులకు డీసీపీ పలు సూచనలు చేశారు. కొత్త సంవత్సర వేడుకల అనుమముతులకు ఈవెంట్ నిర్వాహకులు ఈనెల 15లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనుమతి పొందిన నిర్వాహకులు ఈవెంట్లు నిర్వహించే ప్రాంతంలో సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. వాహన పార్కింగ్ సదుపాయం ఉండేలా చూడాలన్నారు. ప్రధాన రహదారుల్లో వాహనాలను పార్కింగ్ చేయొద్దని అన్నారు. ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన అనుమతి రద్దుచేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్, పీజేఆర్ నగర్‌లో దాదాపు రూ. 3 కోట్లతో చేపట్టిన మల్టీపర్పస్ ఫంక్షన్, చిల్డ్రన్స్ పార్కు పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్, చిల్డ్రన్స్‌పార్కు పనులు పూర్తయితే పీజేఆర్‌నగర్ వాసుల చిరకాల కోరిక తీరుతుందన్నారు. మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో అన్ని సదుపాయాలు ఉంటాయని, స్థానికులు శుభకార్యాలు, సమావేశాలు, జన్మదిన వేడుకలు వంటివి నిర్వహించుకునేలా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో అధికారులు ఏఈ శ్రావణి, వర్క్‌ఇన్‌స్పెక్టర్ రవి, నాయకులు రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, పాండుగౌడ్, జిల్లా గణేష్, శివరాజ్‌గౌడ్, రవి, శ్రీనివాస్, అష్రఫ్, సిహెచ్ భాస్కర్, గుడ్ల శ్రీనివాస్, యాదగిరి, అగ్రవాసు, బాలస్వామి, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

వరదనీటి కాల్వ పనుల పరిశీలన

ఆల్విన్‌కాలనీ డివిజన్ ఉష ముళ్లపూడి రోడ్డులోని ఇండియన్ బ్యాంక్ నుంచి ఎల్లమ్మ చెరువు అలుగు వరకు రూ2కోట్లతో చేపట్టిన వరదనీటి కాల్వ నిర్మాణ పనులను, సీసీరోడ్డు పనులను కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్వరగా వరదనీటి కాల్వ నిర్మాణ పనులు పూర్తిచేశామని, వరదనీటి కాల్వ పనులు పూర్తికావడంతో సీసీరోడ్డు పనులు ప్రారంభించామన్నారు. సీసీరోడ్డు పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా టీ-హబ్ వార్షిక వేడుకలు



వార్షిక వేడుకల్లో మంత్రి శ్రీధర్‌బాబు

రాయదుర్గం, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): టీహబ్‌ను కోవర్కింగ్ ప్లేస్ నుంచి డైనమిక్ ఇన్నోవేషన్ సెంటర్‌గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం టీహబ్ 9వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సాధారణ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నుంచి ఇంటిలిజెన్స్ పవర్‌హబ్‌గా మారిందని, టీహబ్ స్టార్టప్ ముందడుగు మాత్రమే కాదని వాటి వ్యాప్తి, వృద్ధికి కూడా ప్రొత్సాహాన్ని అందిస్తుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణ ఆవిష్కరణ, వ్యవస్థాపకతల్లో గ్లోబల్ లీడర్‌గా ఉండేందుకు సిద్ధంగా ఉందన్నారు. టీహబ్ సీఈవో సుజిత్ జాగిర్‌దార్ మాట్లాడుతూ టీహబ్ స్టార్టప్‌లకు సాధికారిత సహకారాన్ని పెంపొందించడం దేశ ఆర్థికవృద్ధిని నడిపించే లక్ష్యంతో స్థిరంగా కొనసాగుతుందన్నారు. టీహబ్ కొత్త కార్యక్రమాలు శాశ్వత ప్రభావం సృష్టించడానికి ఆవిష్కరణలు చేయ్యడానికి రూపొందించబడుతున్నాయని పేర్కొన్నారు. టీహబ్ తన ఏకో సిస్టంలో అభివృద్ధి చేసిన మూడు ఉత్పత్తులను ప్రదర్శించింది. హయర్ +++ ఇది ప్రపంచంలోని మొటమొదటి ఏఐ ఇంటర్మియర్ కాగా, రెండోది గ్రాఫ్టన్ మోటార్స్ ఇది ఈవీలు, డ్రోన్ల కోసం స్కేలబుల్ ఎలక్ట్రికల్ పవర్ ట్రైన్‌ను, సోల్యూషన్స్ అందిస్తుంది. మూడోది మెరిడియన్ డేటాల్యాబ్స్ హోని కోంబ్. ఇది జియో స్పెషియల్ అనాలసిస్, డిఫెన్స్, స్మార్ట్ సిటీ వంటి పరిశ్రమల కోసం జెన్‌ఎఐఈని సమగ్రపరిచే రియల్ టైమ్ ఐటీటీ ప్లాట్‌ఫాం. కార్యక్రమంలో పలువురు స్టార్టప్ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈవెంట్స్‌లో డ్రగ్స్ వంటివి లేకుండా చూడాలని అలాంటివి సప్లయ్ చేస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సీసీకెమెరాలు తప్పని సరిగా ఏర్పాటుచేసుకోవాలని, తగిన విధంగా ప్రైవేటు సెక్యూరిటీ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

కొత్త మలుపు తిరిగిన వ్యాపారి హత్య కేసు

- నలుగురు కలిసి చంపారు.. ఒక్కరు లొంగిపోయారు
- పోలీసుల విచారణలో వెల్లడైన కొత్త విషయాలు

హయత్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): అప్పు ఇచ్చిన వ్యాపారిని హత మార్చిన కేసులో కొత్త కోణాలు వెలుగుచూస్తున్నాయి. వ్యాపారిని నలుగురు కలిసి హత్య చేసి ఒక్కడే వచ్చి లొంగిపోయినట్లు తెలుస్తుంది. వడ్డీ వ్యాపారి వేధింపులతో విసిగిపోయిన నలుగురు కలిసి పథకం ప్రకారం ఈ హత్య చేసినట్లు తెలుస్తుంది. నలుగురిలో ఒకరు వ్యాపారికి దూరం బంధువు వరుసకు (బావమర్ది) అవుతారు. సదరు వ్యక్తికి చెందిన ఓ వ్యాపార సముదాయాన్ని మృతుడు కాశీరావు అప్పు కిందకు రాయించుకున్నట్లు సమాచారం. వ్యాపారిని హత్య చేసిన తరువాత శేఖర్‌గౌడ్ ఒక్కరే వచ్చి హయత్‌నగర్ పోలీసులకు లొంగిపోయాడు. అందరు అదే నిజమని భావించారు. శేఖర్‌గౌడ్‌తో పాటు గదిలో ఉండే శంకర్, సాయిలను పోలీసులు అదుపులోకి తీసుకొని తమదైన రీతిలో విచారించగా అసలు నిజం బయట పడినట్లు తెలుస్తుంది. హయత్‌నగర్ బొమ్మలగుడి వద్ద గల సాయి ఫుడ్ కోర్టును కూడా కాశీరావే పెట్టుబడి పెట్టి నడిపిస్తున్నట్లు తెలుస్తుంది. అందులోనే శంకర్, సాయిలు పని చేస్తున్నారు. మంగళవారం ఉదయం కారులో సదరు వ్యాపారి బంధువు ఇంటికి వచ్చినట్లు స్థానికులు గుర్తించారు. నలుగురు పైన ఉండగానే కాశీరావు అక్కడికి వెళ్లి ఉంటాడు. దీంతో వడ్డీ కోసం వేధించే కాశీరావును హతమార్చాలని నిర్ణయించుకుని హత్య చేసినట్లు తెలుస్తుంది. బలంగా ఉన్న కాశీరావును ఒక్క శేఖర్‌గౌడ్ హత్య చేశాడంటే నమ్మలేక పోయారు పోలీసులు. ముగ్గురు వ్యక్తులు పట్టుకోగా శేఖర్‌గౌడ్ సర్జికల్ బ్లేడుతో దాడి చేసి ఉంటాడని తెలుస్తుంది. పోస్టుమార్టం రిపోర్టులో సైతం బ్లేడు కాశీరావు గొంతులో ఇరుకుని ఉండడంతో డాక్టర్లు తొలగించారు. బలంగా గొంతు కోయడం వల్లనే తుప్పు పట్టిన బ్లేడు గొంతులో ఇరుకుని ఉంటుంది. పోలీస్టుమార్టం రిపోర్టు ఆధారంగానే గదిలో ఉండే మరో ఇద్దరిపైన పోలీసులకు అనుమానం కలిగింది. హత్యలో కాశీరావు బంధువు ఉంటాడని ఎవరు ఊహించలేక పోయారు. కాశీరావు చనిపోయిన తరువాత శేఖర్‌గౌడ్‌ను పోలీసులకు లొంగిపోమ్మని చెప్పిన ముగ్గురు పారిపోయారు. బయట ఉండి అన్ని తాము చూసుకుంటామని చెప్పి శేఖర్‌గౌడ్ లొంగిపోయాలా చేశారు. ఆ తరువాత పోలీసులు విచారణలో భాగంగా శేఖర్‌గౌడ్‌తో పాటు గదిలో ఉండే శంకర్, సాయిలను తీసుకుని వచ్చి విచారిస్తే అసలు విషయం బయట పడినట్లు తెలుస్తుంది.

గూగుల్‌లో వెదికి.. సైబర్ నేరగాళ్లకు చిక్కి..

- లోన్ ఇప్పిస్తామని మోసం
- యువకుడి నుంచి రూ. 1.10లక్షలు కొట్టేసిన కేటుగాళ్లు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): నగరానికి చెందిన 27 ఏళ్ల యువకుడు డేటా ఎనలిస్టుగా పనిచేస్తున్నాడు. బ్యాంకు నుంచి పర్సనల్ లోన్ తీసుకోవాలనుకున్నాడు. ఏదైనా బ్యాంకు కాంటాక్టు నంబర్ దొరుకుందేమోనని గూగుల్‌లో వెతికాడు. ఈ క్రమంలో అతడికి ఐసీఐసీఐ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ పేరుతో ఒక నంబర్ దొరికింది. ఆ నంబర్‌కు కాంటాక్ట్ చేశాడు. అవతలి వ్యక్తి తాను ఐసీఐసీఐ ప్రతినిధిగా చెప్పుకున్నాడు. లోన్ మంజూరు చేయాలంటే అందుకు అవసరమైన డాక్యుమెంట్లు పంపాలని సూచించాడు. దాంతో బాధితుడు అతడు చెప్పినట్లు కొన్ని డాక్యుమెంట్లు పంపించాడు. మీకు పర్సనల్ లోన్ వచ్చే అవకాశం చాలా తక్కువ అని, అందుకు అవసరమైన అర్హతలు లేవన్నాడు. బ్యాంకు మేనేజర్ సహకారంతో బ్యాక్ ఎండ్ ద్వారా లోన్ మంజూరు చేయిస్తానని, ప్రాసెస్ ఫీజు చెల్లించాలని రూ. 40 వేలు తీసుకున్నాడు. ఆ తర్వాత అకస్మాత్తుగా బ్యాంకు మేనేజర్ తండ్రి ఆరోగ్యం బాగోలేక మృతి చెందాడని, లోన్ ప్రాసెస్ ఆలస్యం అయిందని, కాస్త ఓపిక పట్టాలని సూచించాడు. కొద్దిరోజులకు కొత్త మేనేజర్ వచ్చాడని, మళ్లీ ప్రాసెస్ మొదటికి వచ్చిందని, ఆయనకు ఇవ్వాల్సింది ఇస్తే ప్రాసెస్ పూర్తవుతుందని చెప్పాడు. ఇలా దశలవారీగా రూ. 1.10 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు తర్వాత స్పందించడం మానేశారు. మోసపోయానని గ్రహించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కార్వాన్‌లో ఎక్సైజ్ పోలీసుల తనిఖీలు

- నలుగురు గంజాయి స్మగ్లర్స్ అరెస్టు
- రెండు కేజీల గంజాయి, నాలుగు బైక్‌లు స్వాధీనం
- 30 మంది వినియోగదారులను గుర్తించిన పోలీసులు



నిందితులను అరెస్టు చేసిన ఎక్సైజ్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కొంతమంది గంజాయి విక్రయాలు జరుపుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు కార్వాన్ పరిధిలో దాడులు చేశారు. ఈ దాడిలో నలుగురు విక్రేతలను అరెస్టు చేశారు. వారి నుంచి 2.1కేజీల గంజాయి, నాలుగు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. వాటి మొత్తం విలువ రూ. 2 లక్షలు ఉంటుందని అధికారులు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే.. కార్వాన్‌కు చెందిన ఎండీ సలీంఖాన్, ఎండీ ఇంతియాజ్, వంశీకృష్ణ, సోనూ, అమర్, సల్మాన్, నరేందర్, తుజ్జాసింగ్, కృష్ణకుమార్ ముఠాగా ఏర్పడి నగరంలో గంజాయి సరఫరా చేస్తున్నారు. గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం మోపుతున్న ఎక్సైజ్ పోలీసులకు ఈ ముఠా విక్రయాల గురించి విశ్వసనీయ సమాచారం అందింది. దాంతో ఎస్‌టీఎఫ్ టీమ్ లీడర్ అంజిరెడ్డి బృందం రంగంలోకి దిగింది. కార్వాన్ పరిధిలోని టోలీ మజీద్ ప్రాంతంలో దాడి చేసి ఎండీ సలీంఖాన్, ఎండీ ఇంతియాజ్, వంశీకృష్ణ, సోనూలను పట్టుకున్నారు. మిగిలిన ఐదుగురు పరారీలో ఉన్నారు.

తాగునీరు రోడ్డుపాలు



తాగునీరు వృథా అవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. శేరిలింగంపల్లి డివిజన్ మసీద్‌బండ గ్రామంలో పైపు లైను లీకై రోజుల తరబడి ప్రధాన రోడ్డుపై నీరు పారుతోంది. వాటర్‌వర్క్స్ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా స్పందించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- గచ్చిబౌలి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి)

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడుదాం



హెచ్‌సీయూలో పోస్టరును ఆవిష్కరిస్తున్న వీసీ బీజేరావు, రిజిస్ట్రార్ దేవేశ్ నిగమ్ తదితరులు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): విద్యా సంస్థల్లో డ్రగ్స్ వినియోగంపై ఐక్యంగా పోరాడాలని హెచ్‌సీయూ విద్యార్థులకు వైస్‌చాన్స్‌లర్ బీజేరావు పిలుపునిచ్చారు. తెలంగాణ నార్కోటిక్ బ్యూరో పోస్టర్‌లను ఆవిష్కరించిన అనంత రం ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్ వినియోగం సామాజిక దురాగతాలకు దారితీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వంతో కలిసి ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ దేవేష్ నిగమ్ మాట్లాడుతూ.. డ్రగ్స్ వాడకం వలన జరిగే నష్టాలు, హానికరమైన ప్రభావాలపై ప్రజలకు మరింతగా అవగాహన కల్పించాలన్నారు. యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.కృష్ణయ్య మాట్లాడుతూ.. త్వరలో తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో సహకారంతో యాంటీ డ్రగ్ రైడ్‌లను నిర్వహిస్తామని ప్రకటించారు. సమాజంలో మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టడం, అవగాహన పెంచడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

2కే రన్ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి సీతక్క

పంజాగుట్ట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): యువత చెడు అలవాట్ల బారిన పడొద్దని, అందరం కలిసి డ్రగ్స్ రహిత తెలంగాణను నిర్మిద్దామని రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. డ్రగ్స్ రహిత తెలంగాణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 21న తెలంగాణ విద్యాసమితి ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డులో నిర్వహించనున్న 2కే రన్ పోస్టర్‌ను శుక్రవారం ఆమె సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ 2కే రన్‌లో యువత పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు పి.తారక్‌గౌడ్, రేవంత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కిశోర్ రెడ్డి, అందె రవికుమార్, భరత్, సంతోష్ నాయుడు, మారుతి, రఘు, శ్రీను నాయక్, అశోక్, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

భవనం ఘనం.. సౌకర్యాలు అంతంత మాత్రం

- మరుగుదొడ్లు లేక విద్యార్థుల ఇబ్బంది
- కుత్బుల్లాపూర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఇదీ పరిస్థితి



ఒకేషనల్ జూనియర్ కాలేజీ భవనం

షాపూర్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వృత్తి విద్యా కోర్సులు బోధించే ఒకేషనల్ జూనియర్ కళాశాలలు మొత్తం ఐదు ఉండగా వాటిలో ఒకటి కుత్బుల్లాపూర్‌లో ఉంది. ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో వృత్తి విద్యా కోర్సుల్లో భాగంగా మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్స్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ ఎలక్ట్రికల్ ల్యాబ్ టెక్నీషియన్స్, కంప్యూటర్ సైన్స్ కోర్సులను బోధిస్తున్నారు. ప్రారంభంలో అడ్మిషన్స్ అంతంత మాత్రమే ఉన్నా తర్వాత పెరిగాయి. ప్రస్తుతం కళాశాలలో 700 మంది చదువుకుంటున్నారు. వీరిలో 300 మంది బాలురు, 400 మంది బాలికలు ఉన్నారు. కుత్బుల్లాపూర్ ప్రభుత్వ ఒకేషనల్ కాలేజీని రూ. 1.40 కోట్లతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తన తండ్రి కేఎం పాండు జ్ఞాపకార్థం నిర్మించారు. అన్ని హంగులతో భవనాన్ని నిర్మించినా.. మరుగుదొడ్లు, నీటి సౌకర్యం కల్పించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

సౌకర్యాలు కల్పించాలి

ఒకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని పలువురు కోరుతున్నారు. బాత్‌రూమ్, మరుగుదొడ్ల సౌకర్యం లేక విద్యార్థినులు ఇబ్బంది పడుతున్నారని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

ఆరు బయటకు..

కాలేజీలో బాత్‌రూమ్‌లు లేకపోవడంతో విద్యార్థులు బయటకు వెళ్తున్నారు. విద్యార్థినులు సాయంత్రం వరకు ఉగ్గబట్టుకోవాల్సిన దుస్థితి. పక్కనే ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని మరుగుదొడ్లను వాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకేషనల్ కళాశాలలో మరుగుదొడ్లు లేకపోవడంతో 400 మంది విద్యార్థినులు అవస్థలు పడుతున్నారు. ఎక్కువ మంది ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని మరుగుదొడ్లను ఉపయోగించడంతో అపరిశుభ్రంగా ఉంటున్నాయి.

కొంపల్లి మున్సిపల్ అభివృద్ధికి రూ.5.45 కోట్లు కేటాయింపు

చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్


కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ శ్రీశైలంయాదవ్

పేట్ బషీరాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.5.45 కోట్లను కేటాయిస్తూ పాలకవర్గం తీర్మానం చేసిందని చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, యూజీడీ, కల్వర్టు, ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలకు మరమ్మతులు, వీధి లైట్ల ఏర్పాటు, జిల్లా పరిషత్ పాఠశాలలో వంటశాల నిర్మాణం, 2వ వార్డులో పబ్లిక్ టాయిలెట్ల ఏర్పాటు, హరితహారం, పారిశుధ్య పనులు, వాహనాల మరమ్మతులకు ఈ నిధులను కేటాయించినట్లు తెలిపారు. కొంపల్లి మున్సిపల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని ఆయన ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీహరి, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, డీఈ నరేష్, మేనేజర్ వెంకటేశం, అధికారులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ


పడిపూజలో కేఎం ప్రతాప్ తదితరులు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్ పరిధి రుక్మిణి ఎస్టేట్స్‌లో శంకర్‌రావు, ప్రవీణ్ స్వాముల ఆధ్వర్యంలో 18వ అయ్యప్ప స్వామి మహాపడిపూజను ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు కేఎం ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరై అయ్యప్పకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బాబు, గజపతి, దుర్గారావు, పవన్, సూరి, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెబుతారు

గృహనిర్బంధంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద


పోలీసుల మధ్య గృహ నిర్బంధంలో ఉన్న ఎమ్మెల్యే వివేకానంద తదితరులు

పేట్ బషీరాబాద్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెబుతారని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించనున్న అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంతో పాటు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై అక్రమ కేసులు, అరెస్ట్‌లను నిరసిస్తూ చేపట్టనున్న నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను పేట్ బషీరాబాద్ పోలీసులు శుక్రవారం ఉదయం 6 గంటలకే గృహనిర్బంధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను ఎక్కడికక్కడ నిర్బంధం చేస్తూ.. ప్రజాపాలన అంటూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్‌పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌ల నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చక్కని చేతిరాత ఆత్మస్థైర్యాన్ని పెంచుతుంది

మండల విద్యాశాఖ అధికారి జెమినీకుమారి


వంపు మల్లయ్యను శాలువాతో సన్మానిస్తున్న జెమినీకుమారి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): చక్కని చేతిరాత విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచుతుందని కుత్బుల్లాపూర్ మండల విద్యాశాఖ అధికారి జెమినీకుమారి అన్నారు. శుక్రవారం రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గురుమూర్తినగర్ ప్రభుత్వ పాఠశాలలో వారం రోజుల నుంచి జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం కొనసాగుతోంది. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై సంస్థ డైరెక్టర్ వంపు మల్లయ్యను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య, సుదర్శన్, ఉపాధ్యాయులు, రాఘవేంద్ర రెడ్డి, ధన్‌రాజ్, దివ్య, రుఖియా పాల్గొన్నారు.

కాంగ్రెస్ యువజన నాయకులకు సన్మానం


నూతనంగా ఎన్నికైన వారిని సన్మానిస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

దుండిగల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి నూతనంగా ఎన్నికైన నాయకులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి ఆయన కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన వారికి చేరేలా పార్టీ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సభ్యులు, మున్సిపల్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడుదాం

- విద్యార్థులకు హెచ్‌సీయూ వీసీ బీజేరావు పిలుపు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): విద్యా సంస్థల్లో డ్రగ్స్ వినియోగంపై ఐక్యంగా పోరాడాలని హెచ్‌సీయూ విద్యార్థులకు వైస్‌చాన్స్‌లర్ బీజే రావు పిలుపునిచ్చారు. తెలంగాణ నార్కోటిక్ బ్యూరో పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్ వినియోగం సామాజిక దురాగతాలకు దారితీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వంతో కలిసి ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ దేవేష్ నిగమ్ మాట్లాడుతూ.. డ్రగ్స్ వాడకం వలన జరిగే నష్టాలు, హానికరమైన ప్రభావాలపై ప్రజలకు మరింతగా అవగాహన కల్పించాలన్నారు. త్వరలో తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో సహకారంతో యాంటీ డ్రగ్ రైడ్‌లను నిర్వహిస్తామని వర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బి.కృష్ణయ్య ప్రకటించారు.

యూకేలో ఉన్నత విద్యకు అవకాశాలు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): జనాభా పెరుగుదల, ఉన్నత విద్య చదివే వారి సంఖ్యను పరిశీలిస్తే భారత్ ప్రపంచ కేంద్రంగా మారిందని శాన్ డియాగో విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ చెల్ రాబర్ట్స్ అన్నారు. గ్రాడ్ రైడ్ సంస్థ సహకారంతో శుక్రవారం నోవాటెల్‌లో ఏర్పాటు చేసిన షిఫ్టెడ్ కార్యక్రమంలో మాట్లాడారు. యూకేలో ఉన్నత విద్యాకు అపార అవకాశాలున్నాయన్నారు. గ్రాట్ రైడ్ సంస్థ సహవ్యవస్థాపకులు శశిధర్ సిస్టా మాట్లాడుతూ.. ఏఐ ఆధారిత టెక్నాలజీ వినియోగించి విద్యార్థులకు సలహాలు, సూచనలు, సహకారంతోపాటు ఆర్థిక రుణాలు వచ్చేలా కృషి చేస్తున్నామన్నారు.

సీపీఎం మహాసభలను జయప్రదం చేయండి


పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న లక్ష్మణ్

షాపూర్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): భారత కమ్యూనిస్టుపార్టీ మేడ్చల్ మాల్కాజిగిరి జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం సూరారం డివిజన్ కార్యదర్శి పి. అంజయ్య కోరారు. శుక్రవారం షాపూర్‌నగర్‌లోని శుభం హోటల్ సమీపంలో లేబర్ అడ్డా వద్ద పార్టీ జెండాను మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్‌తో కలిసి ఆవిష్కరించారు. లక్ష్మణ్ మాట్లాడుతూ.. శనివారం నుంచి ప్రగతినగర్‌లో జరిగే పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభల్లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య, డీజీ నర్సింహారావు, పాలడుగు భాస్కర్, పార్టీ జిల్లా కార్యదర్శి పి. సత్యం, బాచుపల్లి మండల కార్యదర్శి, నిజాంపేట్ కార్పొరేటర్ వెంకట్రామయ్య పాల్గొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు బి. సత్యం, దేవదానం, అంజయ్య, పార్టీ నాయకులు శ్రీను, ఏసు, మల్లారెడ్డి, మాదవరెడ్డి, సాయి, వీరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయండి


యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన వారిని సన్మానిస్తున్న శ్రీశైలంగౌడ్

షాపూర్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): యూత్ కాంగ్రెస్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన పొన్నం తరుణ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన బొమ్మక్ అజయ్, రాహుల్ యాదవ్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కూన రాఘవేంద్రగౌడ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు వినోద్, కాంతి, నాగరాజు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఎంప్లాయిూస్ యూనియన్ ఎన్నికల్లో శ్రీశైలంగౌడ్ విజయం


నూతన అధ్యక్షుడు శ్రీశైలంగౌడ్‌తో కార్మికులు

జీడిమెట్ల, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్‌లోని హిందూస్థాన్ మెషీన్ టూల్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికలు నిర్వహించారు. ఐఎన్‌టీయూసీ తరపున మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, హెచ్‌ఎంటీ తెలంగాణ యూనియన్ తరపున సుదర్శన్‌రావు పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో శ్రీశైలంగౌడ్ గెలుపొందారు. ఆయన మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల సాధనకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలం, సత్యనారాయణ, శ్రీవల్లి, లక్ష్మణ్, శ్రీనివాస్‌నాయక్, కార్మికులు పాల్గొన్నారు.


గూగుల్‌లో వెదికి.. సైబర్ నేరగాళ్లకు చిక్కి..

- యువకుడి నుంచి రూ. 1.10లక్షలు లూటీ

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): నగరానికి చెందిన 27 ఏళ్ల యువకుడు డేటా ఎనలిస్టుగా పనిచేస్తున్నాడు. బ్యాంకు నుంచి పర్సనల్ లోన్ తీసుకోవాలనుకున్నాడు. ఏదైనా బ్యాంకు కాంటాక్టు నంబర్ దొరుకుందేమోనని గూగుల్‌లో వెతికాడు. ఈ క్రమంలో అతడికి ఐసీఐసీఐ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ పేరుతో ఒక నంబర్ దొరికింది. ఆ నంబర్‌కు కాంటాక్ట్ చేశాడు. అవతలి వ్యక్తి తాను ఐసీఐసీఐ ప్రతినిధిగా చెప్పుకున్నాడు. లోన్ మంజూరు చేయాలంటే అందుకు అవసరమైన డాక్యుమెంట్లు పంపాలని సూచించాడు. దాంతో బాధితుడు అతడు చెప్పినట్లు కొన్ని డాక్యుమెంట్లు పంపించాడు. మీకు పర్సనల్ లోన్ వచ్చే అవకాశం చాలా తక్కువ అని, అందుకు అవసరమైన అర్హతలు లేవన్నాడు. బ్యాంకు మేనేజర్ సహకారంతో బ్యాక్ ఎండ్ ద్వారా లోన్ మంజూరు చేయిస్తానని, ప్రాసెస్ ఫీజు చెల్లించాలని రూ. 40 వేలు తీసుకున్నాడు. ఆ తర్వాత అకస్మాత్తుగా బ్యాంకు మేనేజర్ తండ్రి ఆరోగ్యం బాగోలేక మృతి చెందాడని, లోన్ ప్రాసెస్ ఆలస్యం అయిందని, కాస్త ఓపిక పట్టాలని సూచించాడు.

కొద్దిరోజులకు కొత్త మేనేజర్ వచ్చాడని, మళ్లీ ప్రాసెస్ మొదటికి వచ్చిందని, ఆయనకు ఇవ్వాల్సింది ఇస్తే ప్రాసెస్ పూర్తవుతుందని చెప్పాడు. ఇలా దశలవారీగా రూ. 1.10 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు తర్వాత స్పందించడం మానేశారు. మోసపోయానని గ్రహించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాజ్యాంగ నిర్మాతకు ఘననివాళి


మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సూరారంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న చిరంజీవి తదితరులు - షాపూర్‌నగర్, డిసెంబర్ 6(ఆంధ్రజ్యోతి)



కొంపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన మాజీ సర్పంచ్ జిమ్మి నాగమణి దేవేందర్, మాజీ వార్డు మెంబర్ సన్నా శ్రీనివాస్ తదితరులు - పేట్‌బషీరాబాద్ (ఆంధ్రజ్యోతి)


బాచుపల్లిలోని తెలుగు విశ్వ విద్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ప్రొ.నిత్యానందరావు, బాలాజీనాయక్, డాక్టర్ బి.రాధ, విజయపాల్ తదితరులు - దుండిగల్ (ఆంధ్రజ్యోతి)

రోడ్లపై మురుగు పరుగు

ఇబ్బంది పడుతున్న భగత్‌సింగ్‌నగర్ వాసులు

భగత్‌సింగ్‌నగర్ ప్రధాన రోడ్డులో పారుతున్న మురుగునీరు


కుత్బుల్లాపూర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్ ప్రధాన రహదారిలో వారం రోజులుగా డ్రైనేజీ మ్యాన్‌హోళ్ల నుంచి మురుగు పొంగి రోడ్లపై పారుతోంది. దీంతో పరిసరాలు దుర్గంధ భరితంగా మారడంతో పాటు వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఎదుట మురుగు నీరు నిల్వడంతో విద్యార్థులు అవస్థలు పడుతన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.


ప్రభుత్వ పాఠశాల ఎదురుగా మురుగునీరు చేరి దుర్గంధంగా మారిన దృశ్యం

మరమ్మతులు చేయిస్తాం

భగత్‌సింగ్‌నగర్‌లో ఉన్న సమస్య నా దృష్టికి రాలేదు. క్షేత్రస్థాయిలో పరిశీలించి డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు పొంగకుండా చర్యలు తీసుకుంటాం.

- అశోక్, జలమండలి జనరల్ మేనేజర్